ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425

www.andhrapragathi.com

నేటి

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 219 సోమవారం 01 ఏప్రిల్ 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

## హైదరాబాద్ నుంచి హైదకూ విమాన సర్వీస్ సేవలు



**ఆంధ్ర ప్రగతి/హైదరాబాద్, మార్చి 31:** బాల రాముడి దర్శనానికి వెళ్తే భక్తుల కోసం హైదరాబాద్ నుంచి అయోధ్యకు విమాన సేవలు అందుబాటులోకి రానున్నట్లు కేంద్ర మంత్రి, బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు.విమాన సర్వీసు ప్రారంభించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు ఫిబ్రవరి 26న లేఖ రాసినట్టు పేర్కొన్నారు.ఏప్రిల్ 2 నుంచి వారానికి 3 రోజులు (మంగళ, గురు, శనివారం) స్పైస్ జెట్ సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ఉదయం 10:00 గంటలకు బయల్దేరి 12:45కు అయోధ్యకు చేరుకుంటాయి. తిరిగి అక్కడి నుంచి మధ్యాహ్నం 01:25కి బయలుదేరుతాయి.

## జగన్‌ను ఓడించేందుకు
# ప్రజలంతా సిద్ధం కావాలి

**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 31:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం ఎన్డీఏ ప్రభుత్వం రావాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజాగళం సభలకు వస్తున్న స్పందన చూస్తుంటే..ఈ ఎన్నికల్లో వైసీపీ చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. మార్కాపురం, ఎమ్మిగనూరు ప్రజాగళం సభల్లో ఆయన మాట్లాడారు. భూస్వాములు, పెత్తందారుల పార్టీ వైసీపీ అయితే, అన్ని వర్గాల పేదలను పైకి తీసుకువచ్చిన పార్టీ తెలుగుదేశమని చంద్రబాబు నాయుడు అన్నారు.కులాల పేరుతో బీసీలను వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులుకు గురిచేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత చట్టపరంగా కులగణన నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈసారి ఎన్నికల్లో ఫ్యాన్ ముక్కలై చెత్తకుప్పలోకి పోతుందన్నారు చంద్రబాబు. నమ్మినోళ్లను నట్టేట ముంచే వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. ఐదేళ్లలో ప్రాజెక్టులకు ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని, టీడీపీ హయాంలో సాగునీటికి రూ. 68 వేల కోట్లు ఖర్చు చేశామని గుర్తు చేశారు. జగన్‌ను ఓడించేందుకు ప్రజలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.తమ పేరుతో లేఖ రాసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. బీజేపీతో తాత్కాలిక పొత్తు అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. టెక్నాలజీని తప్పుడు వార్తలకు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో రాయలసీమలో 102 ప్రాజెక్టులు రద్దు చేశారని, కూలీ పనుల కోసం సీమ నుంచి ప్రజలు వలస వెళ్తున్నారని తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సీమ దశ, దిశ మారుస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాయలసీమ ద్రోహి జగన్‌కు ఒక్క ఓటు కూడా వేయవద్దన్నారు చంద్రబాబు.జగన్‌కు ఓటు వేస్తే మన నెత్తిన మనమే చెత్త వేసుకున్నట్లు చంద్రబాబు అని విమర్శించారు. ప్రతి రోజు బటన్ నొక్కా.. బటన్ నొక్కా అని జగన్ చెబుతున్నారు. బటన్ నొక్కింది ఎంత.. ప్రజాధనం బొక్కింది ఎంత? సమాధానం చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. వైసీపీ అరాచకాలపై ప్రజలంతా చర్చించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామన్నారు. రాయపట్నం పోర్టుకు అన్ని అనుమతులు తెస్తామన్నారు.



## సచివాలయాల దగ్గర
# పెన్షన్ల పంపిణీ



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, మార్చి 31:** సచివాలయాల వద్ద పెన్షన్ల పంపిణీ ఉంటుందని సజ్జల ప్రకటన చేశారు. వాలంటీర్లపై ఎన్నికల సంఘట ఆంక్షలు విధించిన నేపథ్యంలో సచివాలయాల వద్ద పెన్షన్ల పంపిణీ ఉంటుందని అన్నారు.ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని వివరించారు.వాలంటీర్లను తప్పించాలని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం దుర్మార్గం అంటూ ఫైర్ అయ్యారు సజ్జల రామకృష్ణా రెడ్డి. బాబు పాలన అంతా విధ్వంసం.ప్రజలను ఇబ్బంది పెడతారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో మళ్ళీ ఆయన తీరు బయటపడిందన్నారు. వాలంటరీ ల వ్యవస్థ పై ముందు నుంచి చంద్ర బాబు కక్ష్య పెంచుకున్నారుఎన్నికల పేరుతో వాలంటరీ ల వ్యవస్థ ను ఆపాలని చంద్ర బాబు ఇండైరెక్ట్ గా ఈసీ కి పిర్యాదు ఇప్పించారని మండిపడ్డారు సజ్జల రామకృష్ణా రెడ్డి.చంద్రబాబు తీరును ప్రజలంతా గమనించాలి, చంద్రబాబుకు తన లాభం తప్ప ప్రజల ప్రయోజనం అవసరం లేదని సజ్జల వెల్లడించారు.

# నారా లోకేష్‌కు జెడ్ ప్లస్ కేటగిరి భద్రత



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, మార్చి 31:** కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆదేశాలతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సీఆర్పీఎఫ్ బలగాలతో ఆదివారం నుంచి జెడ్ కేటగిరీ భద్రతకల్పించారు. మావోయిస్టుల హెచ్చరికలు, యువగళం పాదయాత్రలో భద్రతా వైఫల్యాలు, నిఘా వర్గాల సమాచారం మేరకు ఆయనకు కేంద్రం జెడ్ కేటగిరీ భద్రత కల్పించాలని శనివారం కీలక ఉత్తర్వులు ఇచ్చింది. ఈ క్రమంలో ఆ ఆదేశాలు అమలు చేస్తూ అధికారులు లోకేశ్ కు జెడ్ కేటగిరీ భద్రత కల్పిస్తున్నారు. 22 మంది సిబ్బంది మూడు షిప్టుల్లో ఆయన భద్రతను నిరంతరం పర్యవేక్షిస్తారు. వీరిలో నాలుగు నుంచి ఐదుగురు ఎన్ఎస్ జీ కమాండోలు ఉంటారు.ముప్పు ఉన్నా నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వం భద్రత తగ్గించిందని, తగిన భద్రత కల్పించాలని రాష్ట్ర హెూమ్ శాఖ, రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి, గవర్నర్ కి ఆయన భద్రతా సిబ్బంది 14 సార్లు లేఖలు రాశారు. భద్రత విషయంలో ఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుని పలుమార్లు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. యువగళం పాదయాత్రలో లోకేష్ టార్గెట్ గా అనేక సార్లు వైసీపీ ప్రేరేపిత భౌతిక దాడులు జరిగాయంటూ రాష్ట్ర హెూమ్ శాఖ, కేంద్ర హెూమ్ శాఖ, గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. అటు, అక్టోబర్ 2016 ఏఓబీ ఎన్ కౌంటర్ తర్వాత లోకేశ్ కు జెడ్ కేటగిరి భద్రత కల్పించాలని నాటి సెక్యూరిటీ రివ్యూ కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

వివరాలు 2లో

## పేద ప్రజలకు మోడీ సర్కార్
# తీపి కబురు..!



**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ,మార్చి 31:** కేంద్రం కొన్ని వందల పథకాలను అమలు చేస్తుండగా ఆ పథకాలలో చాలా పథకాల గురించి ప్రజలకు సరైన అవగాహన లేదు. ఈ-శ్రమ పేరుతో కేంద్ర ప్రభుత్వం అసంఘటిత కార్మికులకు మేలు చెయ్యాలని ప్రణాళిక సిద్ధం చేసింది.ఆధార్ కార్డ్‌ను కలిగి ఉన్నవాళ్లు సులువుగా ఈ శ్రమ్ కార్డ్‌ను పొందే ఛాన్స్ అయితే ఉంటుందని చెప్పవచ్చు. ఈ శ్రమ్ కార్డ్ ను కలిగి ఉన్నవాళ్లు సులువుగా ఎన్నో బెనిఫిట్స్ పొందవచ్చు.

వివరాలు 2లో



# ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త చెప్పిన సీఎం జగన్..!

**ఆంధ్ర ప్రగతి/అమరావతి, మార్చి 31:** ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తోంది. కేవలం పేదలు, బడుగు, బలహీన వర్గాల వారి గురించి మాత్రమే కాక రాష్ట్ర ప్రజలందరి మేలు కోసం ఆలోచిస్తూ.. నిర్ణయాలు తీసుకుంటుంది. సామాన్యులకే కాక ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై కూడా స్పందిస్తూ.. వారిని అన్ని రకాలుగా ఆదుకుంటుంది. ఈ క్రమంలో తాజాగా ఏపీ ప్రభుత్వం కొందరికి శుభవార్త చెప్పింది. వాకి ఖాతాల్లో నగదు జమ చేసేందుకు రెడీ అయ్యింది. ఆ వివరాలు.ఏపీలోని ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది సర్కార్. వారికి ఇవ్వాల్సిన ఏపీజీఎల్ఐ, జీపీఎఫ్ బకాయిల నిధులను ఏపీ ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. బకాయిపడిన నిధుల విడుదలకు సంబంధించి గతంలో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలోనే ప్రభుత్వం హామీ ఇచ్చింది. అంతేకాక మార్చి 31 నాటికి నిధులు జమ చేస్తామని అప్పట్లోనే హామీ ఇచ్చింది. తాజాగా దాన్ని నెరవేర్చింది.ఈ క్రమంలో మార్చి 31, అనగా ఆదివారం నాడు చెప్పిన ప్రకారం ఉద్యోగుల అకౌంట్లలో రూ.1600 కోట్లకు పైగా చెల్లింపులు చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాల్లో పెండింగ్ బకాయిలను రెండు రోజులపాటు జమ చేసింది. ఈ క్రమంలో ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అంతేకాక నెలరోజుల క్రితం ఉద్యోగులు తమ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు దిగాయి. కార్యాచరణను సైతం ప్రకటించాయి. పీఎఫ్, ఏపీజీఎల్ఐ లోన్లు, సరెండర్ లీవ్ ఎన్ క్యాష్‌మెంట్ సహా పెండింగ్ సమస్యలపై ఉద్యో గ సంఘాలు ఉద్యమ కార్యాచరణ సైతం ప్రకటించాయి.ఈ క్రమం లోనే ఛలో విజయవాడకు సైతం పిలుపునివ్వగా.. ప్రభుత్వం తరుపున మంత్రులు ఉద్యోగులతో సమావేశమయ్యారు. వారి డిమాండ్లపై చర్చించారు. అనతరం పెండింగ్ బకాయిలపై ఉద్యోగ సంఘాలకు స్పష్టమైన హామీ ఇవ్వటంతో ఉద్యోగ సంఘాలు ఆందోళనలను విరమించుకున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ప్రభుత్వం తమ సమస్య లను వెంటనే పరిష్కరించింది అంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చెక్ పోస్టులలో ముమ్మర తనిఖీలు

**- ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి నేటి వరకు పట్టుబడిన నగదు వివరాలు - ఎన్నికల నిబంధనలను ఎవరు ఉల్లంఘించిన చర్యలు తప్పవు - ఎన్నికల నిబంధనలను నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నాం - జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 31:** రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కేంద్ర ఎన్నికల కమీషన్, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆద్వర్యంలో నంద్యాల జిల్లా ప్రజలను ప్రలోభాలకు గురి చేసే మద్యం ,నగదు, బంగారం, వెండి మరియు ప్రోత్సాహక బహుమతుల అక్రమ రవాణా నియంత్రణకు అడ్డుకట్ట వేసేందుకు నంద్యాల జిల్లా ఎన్నికల అధికారి ఆద్వ ర్యంలో జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోకి ప్రవేశించు అన్ని మార్గాలలో చెక్పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం షిఫ్ట్ ల వారీగా 24 / 7 విధులలో అప్రమత్తంగా ఉన్న పోలీసు అధికారులు, నంద్యాల జిల్లాలోని అంతర్ జిల్లా బోర్డర్ చెక్ పోస్టులనే కాకుండా అంతర్గత చెక్ పోస్ట్ లలో, విజిబుల్ పోలీసింగ్ లో మరియు జిల్లాలోని ఫ్లయింగ్ స్కాడ్ టీములు, స్టాటిక్ సర్వలెన్స్ టీములు, ఎస్ఎసి టీమ్ లు మొదలగు వారు



ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి నగదును, బంగారం వెండి, ప్రోత్సాహక బహుమతులు మొదలగు వాటిని సీజ్ చేసి త్రీ మ్యాన్ కమిటీకి అప్పగించడం జరుగుతుంది.16-03-2024 నుండి ఇప్పటి వరకు సీజ్ చేసిన నగదు, బంగారం, వెండి మొదలగు వాటి వివరాలులిఎలక్షన్ కోడ్ వచ్చిన రోజు నుండి నేటి వరకు 1,80,65,830/- నగదు,259.53 గ్రాముల బంగారం, 2,360 గ్రాముల వెండి సీజ్ చేసి త్రీ మ్యాన్ కమిటీకి అప్పగి ంచడం జరిగింది.వారి వద్ద సరైన డాకుమెంట్స్ సమర్పించి సీజ్ చేసిన వస్తువులు మరియు నగదును తిరిగి పొందవచ్చు. అంతే తప్ప ఎవరు ఆందోళన చెందనవసరంలేదు.ఇప్పటి వరకు ఎన్నికల నిబందనలను ఉల్లంగించిన వారిపై జిల్లా మొత్తం మీద 24 కేసులు నమోదు చేయబడినాయి. నిబంధనల ప్రకారం 50,000/- రూ.ల కంటే ఎక్కువగా నగదు మరియు ఇతర విలువగల వస్తువులు రవాణా చేసినట్లయితే సంబంధిత ధ్రువ పత్రాలు తప్పనిసరిగా మీ వద్ద ఉంచుకోవాలి.అలాగే బ్యాంక్ నుం డి రూ,, 50,000 కంటే ఎక్కువ నగదు డ్రా చేసినచో బ్యాంక్ లోనే దానికి సంబందించిన సరైన డాకుమెంట్ పొందవలెను.ఎన్నికల నిబందనల మేరకు ఎవరైనా ర్యాలీలు, మైక్‌లు, పార్టీ కి సంబం దించిన వాహనాలకు సంబందించిన ఆర్వో వద్ద సరైన అనుమతి పొంది సదరు డాక్యుమెంట్స్ ను వారి వద్ద నే పెట్టుకొని ఎవరైనా ఎలెక్షన్‌విదులునిర్వర్తిస్తున్న వారు అడిగిన వెంటనే చూపించవలెను.

# తెలుగుదేశం పార్టీలో పెద్దఎత్తున చేరిన విశ్రాంత సైనికులు,సైనిక అధికారులు

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 31:** విశ్రాంత సైనికులను తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించిన నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏ వి సుబ్బారెడ్డి తదితరులు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానం పలికారు.నంద్యాల జిల్లా, నంద్యాల పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు విశ్రాంత సైనికులు నంద్యాల నియోజకవర్గమునకు చెందిన సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ సభ్యులు డి.మౌలాలి, బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ప్రెసిడెంట్ ఇ.వెంకటేశ్వర్లు,సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.హఫీజిల్, బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ సెక్రటరీ షేక్ ఫక్రుద్దీన్, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ కోశాధికారి వి.వి సుబ్బయ్య , సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ లక్ష్మి నాయక్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఎల్.నాయక్ , సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కె.కోటేశ్వరరావు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కమాండెంట్ కె .మల్లారెడ్డి, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ తాహెర్‌అహ్మద్,సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ బాబు, బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ రఫీ, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ తదితర విశ్రాంత సైనికులు అందరూ తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. దేశంలో అనేక ప్రాంతాలలో సేవలు అందించిన





విశ్రాంత సైనికులకు మాజీ మంత్రివర్యులు నంద్యాల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.ఎండి ఫరూక్ గారు , మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి గారు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి గారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏ.వి.ఆర్ ప్రసాదు తదితరులు టిడిపి పార్టీ కండువా వేసి వారందరినీ సాదరంగా ఆహ్వానించడం జరిగినది.ఈ సందర్భంగా ఎన్.ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ ఈరోజు చాలా సంతోషకరమైన విషయం అన్నారు.ఎందుకంటే దేశానికి సేవ చేసిన విశ్రాంత సైనికులు తెలుగుదేశం పార్టీలో చేరిక శుభపరిణామం అన్నారు. ఎందుకంటే వారికి దేశభక్తి ,నీతివంతమైన పాలన నిజాయితీ గల నాయకులు అంటే వారికి చాలా ఇష్టం వారు జీవితంలో చాలా క్రమశిక్షణతో జీవించినటువంటి వ్యక్తులు కాబట్టి వారి సేవలు తెలుగుదేశం పార్టీకి చాలా అవసరం వారందరూ కూడా తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం అహర్నిశలు కృషిచేసి నంద్యాల ఎమ్మెల్యే సీట్ ను భారీ మెజారిటీతో గెలిపించుకొని చంద్రబాబు నాయుడు కి బహుమతిగా ఇవ్వాలన్నారు .ఇక 45 రోజుల్లో ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి చరమగీతం పాడుతామన్నారు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జెండాను రేపరెపలాడిస్తూ విజయడంక మోగించాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ..!


**ఆంధ్ర ప్రగతి/అమరావతి, మార్చి 31:** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకొస్తే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రకటించారు. మహిళలకు నెలకు రూ.8,500 చొప్పున ఏడాదికి రూ.లక్ష ఇస్తామని ఆమె వెల్లడించారు. 'గడప గడపకు కాంగ్రెస్' ప్రచార కార్యక్రమాన్ని షర్మిల విజయవాడలో శనివారం ప్రారంభించి, 9 గ్యారంటీలను ప్రకటించారు. సీఎం జగన్ ప్రత్యేకహోదా తెస్తానని రాష్ట్రాన్ని కేంద్రానికి తాకట్టు పెట్టి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. భాజపాతో రహస్య పొత్తు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల గౌరవాన్ని కేంద్రానికి తాకట్టు పెట్టిన జగన్ మోసాలను ప్రజలకు వివరించాలని షర్మిల కార్యకర్తలకు సూచించారు. 'కేంద్రంలోని భాజపా ప్రభుత్వం రాష్ట్రానికి మేలు చేయకపోయినా.. జగన్, చంద్రబాబు ఆ పార్టీకి బానిసలుగా మారారు. విభజన హామీలు ఒక్కటీ అమలు కాలేదు. ప్రత్యేకహోదా ఊసే లేదు. ప్రధాని మోదీకి జగన్ దత్తపుత్రుడని కేంద్రమంత్రి నిర్మలా సీతారామనే అన్నారు. జగన్, చంద్రబాబులకు ఓటేస్తే భాజపాకు వేసినట్లేనని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలి. భాజపా అంటే.. బాబు, జగన్, పవన్ అని తెలియజేయాలి. రాష్ట్రానికి ప్రత్యేకహోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం' అని షర్మిల అన్నారు. 'కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు వచ్చిన 1,500 దరఖాస్తులపై సర్వేలు చేశాం. అభ్యర్థి పనితీరు, రాష్ట్ర నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేస్తున్నాం. టికెట్లు రానివారు కాంగ్రెస్ గెలుపునకు శ్రమించకపోతే చరిత్ర మనల్ని క్షమించదు. ఎందుకంటే కాంగ్రెస్ దేశంలో అధికారంలోకి రాకపోతే మణిపూర్




లాంటి ఘటనలే పునరావృతమవుతాయి' అని పేర్కొన్నారు. ఏప్రిల్ 1న కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదలవుతుందని, టికెట్ ఎవరికి వచ్చినా విజయానికి మిగిలిన వారంతా కృషిచేయాలని సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి చెప్పారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీల ద్వారా కర్ణాటక, తెలంగాణల్లో మంచి ఫలితాలొచ్చాయని.. పార్టీని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. సీడబ్ల్యూసీ మరో సభ్యుడు గిడుగు రుద్రరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏపీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మేయప్పన్, ఎన్నికల పరిశీలకులు శంకర్, మనోజ్ చౌహాన్, కేంద్ర మాజీమంత్రులు జేడీ శీలం, పళ్లంరాజు, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు జంగా గౌతమ్, సుంకర పద్మశ్రీ తదితరులు మాట్లాడారు. అధికారంలోకి వస్తే రాష్ట్రానికి పదేళ్లు ప్రత్యేకహోదా పెట్టుబడిపై 50% లాభంతో రైతులకు మద్దతు ధర రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ మహిళలకు నెలకు రూ.8,500 చొప్పున ఏడాదికి రూ.లక్ష ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం రూ.400 కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ.. ఉద్యోగాల భర్తీపైనే తొలి సంతకం ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి మహిళ పేరుమీద రూ.5 లక్షలతో పక్కా ఇల్లు ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ పింఛను. అర్హులైన వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు.

# ఏప్రిల్ 2న తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు

**ఆంధ్ర ప్రగతి/తిరుమల, మార్చి 31:** : తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 2న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.ఏప్రిల్ 9న ఉగాది ఆస్థానం సందర్భంగా ఏప్రిల్ 2న మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుందని వివరించారు. ఉదయం 6 నుంచి 11 గంటల వరకు ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేస్తారని వివరించారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి శుద్ధి అనంతరం సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్లు అనంతరం భక్తులను దర్శనానికి అనుమతి ఉంటుందని వెల్లడించారు.



## నారా లోకేష్‌కు జెడ్ ప్లస్ కేటగిరి భద్రత

(మొదటి పేజీ తరువాయి)

అయితే, వాటిని పక్కన పెట్టిన ప్రభుత్వం లోకేశ్ కు వై కేటగిరి భద్రత మాత్రమే కల్పిస్తూ వస్తోంది. దీనిపై లోకేశ్ భద్రతా సిబ్బంది ఫిర్యాదు మేరకు.. సీరియస్ గా తీసుకున్న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆయనకు జెడ్ కేటగిరి భద్రత కల్పించింది.టీడీపీ - బీజేపీ - జనసేన కూటమి అధికారంలోకి రాగానే.. మైనింగ్ విభాగంపై విచారణ కమిటీ వేస్తామని నారా లోకేశ్ అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని అన్నపూర్ణ రెసిడెన్సీలో స్థానికులతో ఆదివారం ఆయన సమావేశమై మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఇసుక విధానం తీసుకొస్తామని.. ఇంటి పన్ను, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, వ్యవసాయ ఆధారిత ఉద్యోగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తామని.. అక్రమ మద్య నియంత్రణ పాలసీ తీసుకొస్తామని చెప్పారు. ఈ సందర్భంగా వైసీపీ, సీఎం జగన్ పై సెటైర్లు వేశారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. సీఎం జగన్ మహా నటుడని ఆయన రాజకీయాలు వదిలేసి సినిమాల్లోకి వస్తే ఆస్కార్ తో పాటు భాస్కర్ అవార్డులు సైతం వస్తాయంటూ ఎద్దేవా చేశారు.

## పేద ప్రజలకు మోడీ సర్కార్ తీపి కబురు..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్‌ధన్ పేరుతో ఈ స్కీమ్ అమలవుతోంది. ఈ స్కీమ్ కు అర్హత పొందిన వాళ్లు 60 ఏళ్ల వయసు వచ్చాక నెలకు రూ.3000 పెన్షన్ పొందే అవకాశాలు ఉంటాయి. ఈ-శ్రమ కార్డు పొందిన వారు లైఫ్ ఇన్సూరెన్స్ పొందే అవకాశాలు ఉంటాయని చెప్పవచ్చు. ఈ స్కీమ్ లో ఉన్నవాళ్లకు దివ్యాంగులైన వారికి ఆర్థిక సాయం కూడా లభించే అవకాశాలు అయితే ఉంటాయి.నిజమైన కార్మికులు ప్రయోజనం పొందాలని భావించి కేంద్రం ఈ స్కీమ్ ను అమలు చేస్తోంది. ఈ స్కీమ్ ద్వారా నిజమైన కార్మికలను గుర్తిస్తూ వాళ్లకు సంక్షేమ ఫలాలను అందిస్తోంది. ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ కలిగి ఉన్నవాళ్లు ఈ స్కీమ్ బెనిఫిట్స్ ను పొందే అవకాశాలు ఉంటాయి. https://eshram.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.14434 నంబర్‌కు కాల్ చేయడం ద్వారా ఈ స్కీమ్ కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చు. ఈ స్కీమ్ వల్ల నిజమైన కార్మికులు దీర్ఘకాలిక ప్రయోజనాలను పొందే అవకాశాలు అయితే ఉంటాయని చెప్పవచ్చు.

## ఆరో తేదీ నుంచి ఉగాది మహోత్సవాలు.. ఏర్పాట్లను పరిశీలించిన ఈవో..!



**ఆంధ్ర ప్రగతి/శ్రీశైలం, మార్చి 31:** ఏప్రిల్ ఆరో తేదీ నుంచి 10వ తేదీ వరకూ శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు ఐదు రోజుల పాటు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైల క్షేత్రానికి వస్తారు. ఈ నేపథ్యంలో ఉగాది ఉత్సవాల నిర్వహణ కోసం శ్రీశైల దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నది. ఈ నేపథ్యంలో వివిధ విభాగాల అధికారులతో కలిసి ఈఓ డీ పెద్ది రాజు ఆదివారం పలు చోట్ల పర్యటించి ఏర్పాట్లను పరిశీలించి.. అధికారులు, సిబ్బందికి పలు ఆదేశాలు ఇచ్చారు. యాంపీ థియేటర్, మల్లమ్మ కన్నీరు, పలు ఉద్యానవనాలు, పార్కింగ్ ప్రదేశాలు, రింగ్ రోడ్డు తదితర ప్రాంతాలను ఈఓ పెద్దిరాజు పరిశీలించారు.



## ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎన్ ఎండి ఫరూక్





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 31:** ఈస్టర్ పండగ సందర్భంగా పలు చర్చిలను సందర్శించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్.ఆదివారం ఈస్టర్ పండుగ సందర్భంగా నంద్యాలలోని స్థానిక పెద్ద చర్చి నందు మరియు హోసన్న ప్రార్ధన మందిరం, జ్ఞానాపురం చిన్న చర్చి లను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అక్కడ ఉన్నటువంటి ప్రజలకు మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఈస్టర్ సందర్భంగా చర్చిలో ప్రార్థన నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఈ ఈస్టర్ పండగను ప్రతి ఒక్కరు బాగా జరుపుకోవాలని అందరూ సుఖశాంతులతో ఉండాలని ఎల్లవేళలా ఆ ఏసుప్రభు మీకు తోడై ఉండాలని బిషప్ వరప్రసాద్ చేత ప్రత్యేక ఆశీర్వాద ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది అలాగే హోసన్న ప్రార్థన మందిరం, జ్ఞానాపురం చిన్న చర్చి పాస్టర్ల చేత కూడా ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్, దేవరపాటి రవి, చిన్న మిద్ద హుస్సేన్, జి జార్జి ఇమాన్యుయల్, శరత్ బాబు, జోసఫ్, ప్రవీణ్ కుమార్, దివాకర్, ధనరాజ్ , బ్యాంకు తిమ్మయ్య, బాల తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఈస్టర్ పండగ సందర్భంగా రోగుల వారి సహాయకులకు అన్నదానం




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 31:** నంద్యాల మార్చి 31 'ఎల్షద్దాయి సన్నిధి ఫౌండేషన్' 19వ వార్డు పొన్నాపురం కాలనీ నంద్యాల, వారి ఆధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది.ఈ అన్నదాన కార్యక్రమము, నంద్యాలలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఉన్న అనేక రోగుల సహాయకులు మరియు అవసరతలో ఉన్నవారికి భోజనములు అందజేశారు.ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ యల్. ఇమ్మానుయేలు, డైరెక్టర్ యల్. ప్రభు ఇమ్మానుయేల్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వాలంటీర్స్ పాల్గొని సహకరించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల ట్రాఫిక్ సిఐ షేక్ ఇస్మాయిల్, మరియు తాలూకా సిఐ దస్తగిరి బాబు హాజరై రోగుల సహాయకులకు భోజనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నంద్యాల ట్రాఫిక్ సిఐ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాలే కాకుండా పేద విద్యార్థులకు ట్యూషన్ మరియు పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ప్రత్యేకంగా ఆసుపత్రి వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానికేతరులను ఓడిద్దాం.. శిల్పా పొల్పాకు అడ్డుకట్ట వేద్దాం

**- నంద్యాలలో అట్టహాసంగా టిడిపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయం ప్రారంభం**

**- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 31:** ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన పరిపాలన తప్పులే ఆయన మెడకు చుట్టుకొని ఈ సాధారణ ఎన్నికల్లో ఓడిపోతున్నాడని, జగన్ ను ఓటమి భయం వెంటాడుతోందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జోష్యం చెప్పారు.ఆదివారం నంద్యాల పట్టణంలో నంద్యాల టిడిపి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నంద్యాల అసెంబ్లీ టిడిపి అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ లు ప్రత్యేక పూజలు చేసి అట్టాహాసంగా ప్రారంభించారు.ఈ సందర్బంగా బైరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం అయిందని, ముఖ్యమంత్రి జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం అభివృద్ధిలో 30 ఏళ్ళు వెనక్కు వెళ్లిందని, రాజధాని లేని రాష్ట్రంగా నిలిపారని విమర్శించారు.జగన్‌కు ఓటమి భయం పుట్టుకుందని, ఈ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం కూలిపోతోందని, దేశంలో, రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని, చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అవబోతున్నారని, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థిగా బైరెడ్డి శబరి, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలువబోతున్నారని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఈ ఇదేళ్ళు జగన్ అడ్డగోలుగా రాష్ట్ర సంపదను దోచుకొని విదేశాలకు తరలిపోయందుకు సిద్ధంగా ఉన్నారని బైరెడ్డి ఆరోపించారు. స్థానికేతర అసెంబ్లీ వై సి పి అభ్యర్థులను ఓడిద్దామని,రాజకీయ విలువలు పాటించకుండా డబ్బు ఆహంకారంతో శిల్పా కుటుంబం శిల్పా పోల్పా అంటూ విర్రవీగుతున్నారని,శిల్పా పోల్పాకు నంద్యాల, శ్రీశైలం నియోజకవర్గం ప్రజలే అడ్డుకట్ట వేయబోతున్నారని బైరెడ్డి అన్నారు.నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఐదేళ్ళు ప్రజలసమస్యలు విస్మరించి ధనార్జనే ధ్యేయంగా ఉంటూ ప్రజలకు ఎంపీ ఎవరు అంటే తెలియకుండా ఉన్నారని, మళ్ళీ ఆయనే ఎంపీ గా పోటీచేస్తున్నాడని నంద్యాల జిల్లా ప్రజలు పోచాను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని బైరెడ్డి అన్నారు.రాయలసీమ అభివృద్ధికి అహర్నిశలు ఉద్యమిస్తున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కూతురు బైరెడ్డి శబరి ని ఎంపీ గా, నంద్యాలలో ఎన్ ఎండి ఫరూక్ ను ఎమ్మెల్యే గా గెలిపించుకోవాల్చిన భాధ్యత మనపై ఉందన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలపై ఉందని టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు తాతిరెడ్డి తులసి రెడ్డి, ఏ వి ఆర్ ప్రసాద్ లు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శివ నాగిరెడ్డి, టీడీపీ నాయకులు నరహరి విశ్వనాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.బైరెడ్డి సమక్షంలో పలువురు టీడీపీ చేరికలు, నంద్యాల, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గంలోని పలువురు వై సి పి నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు, వారికి టీడీపీ కండువా కప్పి బైరెడ్డి ఆహ్వానించి సముచిత స్థానం పార్టీలో ఉంటుందన్నారు.

---

# పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**- నిత్యావసర సేవలందించే 33 విభాగాల వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు సదుపాయం - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 31:** సార్వత్రిక ఎన్నికలు - 2024కు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే 33 నిత్యావసర సేవలు అందించే శాఖలకు చెందిన వారికి కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పిస్తోందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ విభాగాల్లో విధుల్లో ఉంటూ పోలింగ్ రోజు ఓటు వేయలేని 33 శాఖలకు చెందిన వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని, ఈ అవకాశాన్ని అర్హులైన ఆయా విభాగాలకు చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో జిల్లాలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అర్హతవున్న విభాగాల వివరాలను వెల్లడించింది. ఇందు కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించడంతో పాటు పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి ఫారం 12డిలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.ఇందుకోసం జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారిగా ఏపీఎంఐపీ పిడి శివ సత్యనారాయణ, సహాయ నోడల్ అధికారిగా డిపిఓ మంజులవాణిని నియమించడం జరిగిందన్నారు. సదరు నోడల్ అధికారులు సంబంధిత ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం గురించి తెలియజేస్తారన్నారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించిన విభాగాలు.1. మెట్రో, 2. రైల్వే రవాణా (ప్రయాణికులు, సరుకు రవాణా) సేవలు, 3. పోలింగ్ రోజు కార్యకలాపాలను కవర్ చేయడానికి కమిషన్ ఆమోదంతో అధికార లేఖలు జారీ పొందిన మీడియా వ్యక్తులు, 4. విద్యుత్ శాఖ, 5. బీఎస్ఎన్ఎల్, 6. పోస్టల్ టెలిగ్రామ్, 7. దూరదర్శన్, 8. ఆలిండియా రేడియో, 9. రాష్ట్ర మిల్క్ యూనియన్, మిల్క్ కో.ఆపరేటివ్ సొసైటీలు,10. ఆరోగ్య శాఖ,11. ఫుడ్ కార్పొరేషన్ డిపార్ట్మెంట్,12. విమానయానం,13. రోడ్డు రవాణా సంస్థ,14. అగ్నిమాపక సేవలు,15. ట్రాఫిక్ పోలీస్,16. అంబులెన్స్ సేవలు,17. షిప్పింగ్,18. ఫైర్ ఫోర్స్,19. జైళ్లు, 20. ఎక్సైజ్ శాఖ, 21. వాటర్ ఆథారిటీ, 22. ట్రెజరీ సర్వీస్, 23. అటవీశాఖ, 24. సమాచార, ప్రజాసంబంధాల శాఖ, 25. పోలీసు, 26. పౌర రక్షణ- హోంగార్డులు, 27. ఆహార పౌర సరఫరాలు - వినియోగదారుల వ్యవహారాలు, 28. ఎనర్జీ (పవర్),29. ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, 30. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, 31. డిపార్ట్మెంట్ ఆఫ్ పీడబ్ల్యూడి, 32. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్స్, 33. విపత్తు నిర్వహణ శాఖలకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

---

# కోడ్ ఉల్లంఘనపై కొరడా..

**- ఎంసిసి ఉల్లంఘనపై రూ. 2.49 కోట్లు సీజ్**

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు**




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 31:** ఈ నెల 16 వ తేదీన ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన నాటి నుండి ఇప్పటివరకు (31-3-2024) వరకు జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి. ఉల్లంఘనలపై రూ. 1.74 కోట్ల నగదు, రూ.59 లక్షల విలువైన మద్యం, రూ. 16 లక్షల విలువైన వస్తువులు మొత్తం కలిపి రూ. 2.49 కోట్లను స్వాదీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పరుస్తున్నామని, ఎం.సి.సి. ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు. సభలు, సమావేశాలు, ఊరేగింపులు ఎలాంటి కార్యక్రమాలకైనా ముందస్తు అనుమతులు తీసుకోవాల్సి ఉందన్నారు. సువిధా యాప్ ద్వారా అనుమతులు మంజూరు చేయడం, సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించి 100 నిమిషాల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ పటిష్టంగా చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు.సామాన్య ప్రజలు మరియు వ్యాపారస్థులు ఎన్నికల దృష్ట్యా ఇబ్బందులు పడకుండా క్రింది సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. 1.యాభై వేల రూపాయలు మరియు అంతకు మించి నగదు తీసుకొని వెళ్లే వారు సంబంధిత రశీదు మరియు ఆధారాలు వెంట తీసుకొని వెళ్లగలరు.2. విలువైన వస్తువులు మరియు వ్యాపార పరమైన వస్తువులు, సరుకులు తీసుకొని వెళ్ళేటప్పుడు వాటికి సంబంధించిన జీఎస్టీ రశీదు తప్పకుండా తీసుకొని వెళ్లగలరు. 3. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు జప్తు చేసిన నగదు మరియు విలువైన వస్తువులు తమకు చెందినదేనని ధృవీకరిస్తూ సంబంధిత అన్ని ఆధారాలతో నిరూపించగలిగితే క్రింది విదంగా వాటిని తిరిగి మరలా పొందవచ్చున్నారు. పది లక్షల లోపు నగదు కానీ విలువైన వస్తువులు కానీ జిల్లా ఫిర్యాదు కమిటీ ద్వారా తిరిగి పొందవచ్చు. పది లక్షల పైన విలువైన నగదు కానీ, వస్తువులు కానీ ఆదాయపు పన్ను నోడల్ అధికారి ద్వారా తిరిగి పొందవచ్చు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నన్ని రోజులు పై సూచనలు పాటిస్తూ జాగ్రతగా వుండాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## శ్రీ సుంకులా పరమేశ్వరి దేవాలయంలో ముగిసిన పూజలు, హెూమాలు




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 31:** నంద్యాల సుంకులమ్మ వీధిలో ఉన్న శ్రీ సుంకులా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ సుంకుల పరమేశ్వరి దేవాలయానికి అనుబంధంగా నిర్మించిన నూతన పూజా మండప భవనంలో శని వారం ప్రారంభమైన పూజలు,హెూమాలు ఆదివారం పూర్ణాహుతితో ముగిశాయి. రెండు రోజులపాటు ప్రవీణ్ స్వామి, వేణుగోపాలస్వామి, శివ శర్మ బృందం ఆధ్వర్యంలో గణపతి పూజ,పుణ్యాహవచనం,కలశ స్థాపన,శివునికి అభిషేకం, గణపతి హెూమం,లక్ష్మీ గణపతి హెూమం, వాస్తు హెూమం,రక్ష యజ్ఞ హెూమం, నవగ్రహ హెూమం నిర్వహించారు.ఆదివారం పూర్ణాహుతి కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవి కృష్ణ, గౌరవ అధ్యక్షులు గోపిశెట్టి వెంకటసుబ్బయ్య, కార్యదర్శి చిమ్మా నాగన్న, ఉపాధ్యక్షులు ఎచ్చెర్ల నరసింహారావు, సిరిగిరి రామకృష్ణ, కమిటీ సభ్యులు బైగ్గారి ప్రసాద్, గోపిశెట్టి రమేష్, గోపిశెట్టి ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ.. 30 లక్షల రూపాయల వ్యయంతో దేవాలయంలో అభివృద్ధి పనులు ,నూతన పూజా మండప భవన నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని,ఏప్రిల్ 24 వ తేదీన నూతన ధ్వజ స్తంభాల ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఏప్రిల్ 9వ తేదీ ఉగాది రోజు నంద్యాల పట్టణంలో వేలాది మంది భక్తులు సుంకులమ్మకు నైవేద్యం సమర్పించడానికి వస్తారని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# బేతంచెర్ల శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో పసిపిల్లల మరణాలపై సమగ్ర విచారణ జరిపించాలి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 31:** ప్రభుత్వ వైద్యశాలలో పసిపిల్లల మరణాలపై ప్రశ్నించిన సిపిఐ నాయకులను అసభ్య పదజాలంతో దూషించిన డాక్టర్ చరణ్ రాజు పై తక్షణమే కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలి. సిపిఐ డిమాండ్. బేతంచర్ల పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలోప్రసవ సమయంలో మగ శిశువు మృతి చెందాడని జిల్లా అధికారులతో సమగ్ర విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రశ్నించిన సిపిఐ నాయకులపై అసభ్య పదజాలం వాడిన డాక్టర్ చరణ్ రాజు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ..బేతంచర్ల మండలంలోని అంబాపురం గ్రామానికి చెందిన గర్భిణీ మహిళా ప్రసవం నిమిత్తం సుమారు మూడు రోజుల కిందట బేతంచెర్ల పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో చేరడం జరిగిందని స్థానిక డాక్టర్ల నిర్లక్ష్యం కారణం వల్ల శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో పసిపిల్లల మరణాలు నిత్యం సర్వసాధారణమైపోయాయని దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని అనేకసార్లు అధికారులను, ఆర్థిక మంత్రి ని సిపిఐ నాయకులు ప్రజలు విన్నవించుకుంటూ వేడుకున్నప్పటికీ



సామాన్య మధ్యతరగతి ప్రజలకు, అన్యం పుణ్యం తెలియని పసిపిల్లలకు కేవలం చావు మాత్రమే వరమైపోయిందని,మార్చి నెల 13 వ తేదీ న శిశువు మృతి చెందిన ఘటన మరువకముందే అదే పద్ధతిలో మళ్లీ ఈరోజు మగ శిశువు మృతి చెందడం బాధాకరమని సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకు గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రిలే తమకు వరమని ప్రభుత్వ వైద్యశాలకు వస్తారని కానీ పసిపిల్లల ప్రాణాలను కాపాడే వైద్యులు తమ నిర్లక్ష్యం కారణంగా పసిపిల్లల మరణాలకు కారణమవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. డోన్ నియోజకవర్గం లో బేతంచెర్ల లోనే వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పే ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ గారి దృష్టిలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ప్రాణాలకు విలువ లేదని ప్రభుత్వ డాక్టర్ల సిబ్బంది నిర్లక్ష్యానికి పసిపిల్లల ప్రాణాలని గాలిలో కలిసి పోతుంటే మానవత్వం లేని అధికారులకు దున్నపోతులపై వర్షం కురిసినట్టుగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. బేతంచెర్ల పట్టణానికి చెందిన సిపిఐ నాయకులు మార్చి 13వ తేదీన జరిగిన శిశువృతిపై ప్రజా ప్రతినిధులు అధికారులను చేసిన విన్నపాలను స్పందించి ఉంటే ఈరోజు ఈ మరణం సంభవించేదా.అని శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో జరుగుతున్న శిశు మరణాలపై కమిటీ వేసి పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై కేసు నమోదు చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని విషయం తెలుసుకుని ఆసుపత్రికి వద్దకు వెళ్లిన స్థానిక సిపిఐ నాయకులను అక్కడే వైద్యశాలలో ఉన్న డాక్టర్ చరణ్ రాజ్ అధికార పార్టీ నాయకుల అందడం ఉన్నాయని మదంతో దురుసుగా ప్రవర్తించి నోటికి వచ్చినట్లు అసభ్య పదజాలంతో దుర్భాష రాల డం దుర్మార్గమని తక్షణమే డాక్టర్ చరణ్ రాజు పై క్రిమినల్ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని పై నాయకులు హెచ్చరించారు.

# వాలంటీర్ల సేవల నిలుపుదలతో పెన్షన్ తీసుకునే వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది: ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 31:** రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలినాళ్ల నుండే ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల్లో భాగంగా సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ విధానం. వలంటీర్ల ద్వారా ప్రజల ఇళ్ల ముంగిటకే ప్రజాసేవలను అందించే విధానానికి శ్రీకారం చుట్టడం జరిగింది. 2024 సార్వత్రికి ఎన్నికల నేపథ్యంలో వలంటీర్లపై ఎలక్షన్ కమిషన్ తీసుకున్న నిర్ణయం ద్వారా పెన్షన్ తీసుకునే అవ్వా తాతలకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వాలంటీర్లపై తీసుకున్న నిర్ణయం ఈసీ పునః సమీక్షించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈసీ తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలో ఉన్న పెన్షన్ అందుకుంటున్న వృద్ధులు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు తీవ్ర ఇబ్బందులకు గురికావల్సి వస్తుందన్నారు. ఇది కేవలం జగన్ మోహన్ రెడ్డిపై రాజకీయ కక్షతో ప్రతి పక్ష టీడీపీ మరియు జనసేన, బీజేపీ పార్టీలు చేస్తున్న కుట్ర అన్నారు. గతంలో వాలంటీర్లపై జనసేన పవన్ కళ్యాణ్ అనేక మార్లు అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. నేడు ఎన్నికల కమిషన్ కు నిమ్మగడ్డ



రమేష్ కుమార్ సాయంతో చంద్రబాబు ఫిర్యాధు చేయించారని తెలిపారు. వాలంటీర్లతో సంక్షేమ పథకాలను పంపిణీ చేయకుండా ఈసీ తీసుకున్న నిర్ణయం ఎంతో బాధాకరం అన్నారు. చంద్రబాబు కుట్రపూరిత వ్యవహారంతో రాష్ట్రంలో ఉన్న అవ్వాతాతలు దివ్యాగులపై ప్రభావం చూపుతుందని తెలిపారు. అలాగే వైఎస్సార్సీపీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా సింగనమల నియోజకవర్గం నుండి టిప్పర్ డ్రైవర్ గా పనిచేస్తున్న వీరాంజనేయులకు టికెట్ ఇవ్వడంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగన్ మోహన్ రెడ్డి సామాన్యులకు టికెట్ ఇస్తూ సామాజికి న్యాయానికి కట్టుబడి సరికొత్త సాంప్రదాయానికి నాందిపలికారని తెలిపారు. ఈనాటికీ టీడీపీ నాయకులు, చంద్రబాబు పేదలపై వివక్ష చూపడం దుర్మార్గమై చర్యలన్నారు. పేదలపై దళితులపై అక్కసుతో చంద్రబాబు మాట్లాడటం సరికాదన్నారు. సింగనమన వైఎస్సార్సీపీ అభ్యర్థి వీరాంజనేయులు విద్యావంతుడని ఏంఏ బీఈడీ చదివిన నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తిగా ఉంటూ తన కుటుంబాన్ని పోషించుకొనేందుకు ఆత్మాభిమానంతో పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. పేద కార్మికులు, దళితులు ఎన్నికల్లో, చట్ట సభల్లో కూర్చునేందుకు పనికిరారని చంద్రబాబు కించపరిచే వ్యాఖ్యలు చేయడం తన పెత్తందారి పోకడలకు నిదర్శనం అన్నారు. నంద్యాలలో ఎన్నికల నేపథ్యంలో ఉన్న నిబంధనల మేరకు పట్టణంలో వ్యాపార సంస్థల వారు ఆందోళన చెందుతున్నారని, తమ వ్యాపారాలు ముగిసిన తర్వాత నగదును తీసుకెళ్తున్న సమయంలో తనిఖీలు చేసి ఇబ్బందులు గురిచేయడంతో వారు రోడెక్కి ఆందోళల చేశారని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారులతో చర్చించి చర్యలు తీసుకునేలా కోరడం జరుగుతుందన్నారు. వ్యాపారస్తులకు తన పూర్తి మద్దతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు లక్ష్మీనారాయణ, సుధాకర్ రెడ్డి , తదితరులు ఉన్నారు.

# ఈస్టర్ పర్వదినం సందర్భంగా యేసయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి: ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి







**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 31:**ఈస్టర్ పర్వదినాన యేసయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవి రెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్ రక్షణాలయంలో ఈస్టర్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పాల్గొన్నారు. వీరితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషా వలి, కౌన్సిలర్ ఎద్దు మనోరంజని, రాష్ట్ర వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ కార్యదర్శి కారు రవికుమార్, స్థానిక చర్చి పెద్దలు ఇమ్మానియేల్ తదితరు లున్నారు.ఎమ్మెల్యే మాట్లాడు తూ... కరోనా కష్టకాలంలో అందరము అనేక ఇబ్బందులు పడ్డామని దేవుని దయవల్ల నేడు జీవిస్తున్న అందరూ మరో కొత్త జీవితాన్ని ప్రారంభించామని, ఇదంతా భగవంతుని దీవెనలు ఆశీస్సులు మనందరిపై ఉండడంవల్లనే జరిగిం దన్నారు. ఈస్టర్ పండుగ జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి ఆ యేసయ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ఉండాలని కోరారు. మీ అందరి ఆశిస్సులు దీవెనలు శిల్పా కుటుంబంపై చూపిన ప్రేమ అభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామాన్నారు. రానున్న రోజుల్లో మీ అందరి ప్రార్ధనలో జగనన్నను, తనను గుర్తు చేసుకోవాలని కోరారు. రాష్ట్రం బాగుం డాలంటే రాజు బాగుండాలని, మీ అందరి యొక్క ఆశీస్సులు నాపై జగన్ అన్న పై ఉండాలని కోరా రు. ప్రత్యేకంగా నంద్యాల ప్రజలందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో డా. మనోజ్ కుమార్, జర్నలిస్ట్ రాజు, ప్రభాకర్, సాల్మన్ రాజు, మన్యంపల్లి రాజులు పాల్గొన్నారు.

# సబ్కా సర్వ సభ్య సమావేశంలో ఏకగ్రీవంగా నూతన అధ్యక్షుడిగా శెట్టి విజయకుమార్ నియమాకం

### -హర్షం వ్యక్తం చేస్తున్న బలిజ సంఘీయులు, సన్నిహితులు

**ఆంధ్ర ప్రగతి/ఆళ్లగడ్డ, మార్చి 31:** స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్ట్స్ అసోసియేషన్ (ఎస్ఏబీసీఏ) అధ్యక్షుడిగా శెట్టి విజయకుమార్ ను సర్వ సభ్య సమావేశంలో కాంట్రాక్టర్స్, బిల్డర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఆయన సన్నిహితులు, బలిజ వర్గీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఈనెల 1వ తేదీ నుండి సబ్కా(ఎస్ఏబీసీఏ) అధ్యక్షుడిగా శెట్టి విజయ్ కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆరో కన్ స్ట్రక్షన్ లిమిటెడ్ ఎండీగానూ, అహోబిళం శ్రీకృష్ణదేవరాయ కాపు అన్నదాన సత్రం అధ్యక్షులుగా శెట్టి విజయ్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.అలాగే ఆయన సబ్కా(ఎస్ఏబీసీఏ) ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయనను అధ్యక్షుడిగా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి బాధ్యతలు మరెన్నో ఆయన చేపట్టాలని, ఉన్నతంగా రాణించాలని బలిజ సంఘీయులు, సన్నిహితులు పిలువునిచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. శెట్టి విజయ్ కుమార్ ది నంద్యాల జిల్లా రుద్రవరం మండలం ఆలమూరు గ్రామం కాగా, ఆయన హైదరాబాద్ లో స్థిరపడ్డారు. వివిధ వ్యాపార రంగాల్లో రాణిస్తున్నారు.



# 40 వ సారి చాలా అరుదుగా దొరికే ఏబి పాజిటివ్ టైప్ టు గ్రూపు రక్తదానం చేసిన శివకృష్ణ



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 31:** నంద్యాల పట్టణంలోని దుర్గా హాస్పిటల్ లో మహిళ చికిత్స కోసం చేరినది. మహిళను పరీక్షించిన వైద్యులు. మహిళకు గర్భసంచి ఆపరేషన్ చేయాలి ఆపరేషన్ చేయడానికి బ్లడ్ తక్కువగా ఉన్నదని పేషెంట్ బంధువులకు డాక్టర్ తెలిపారు. పేషెంట్ బంధువులు మదర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు. బ్లడ్ మురళిని సంప్రదించగా వెంటనే స్పందించి. గోస్పాడు మండలం సంబవరం గ్రామానికి చెందిన నాకు అత్యంత సన్నిహితుడు నా శ్రేయోభిలాషి కి ఫోన్ చేసి బ్లడ్ అవసరమని చెప్పగానే. వెంటనే స్పందించి. నంద్యాలలోని ఓ ప్రైవేట్ బ్లడ్ బ్యాంకు లో ఏబీ పాజిటివ్ టైప్ టు రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసిన శివకృష్ణను మదర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు. బ్లడ్ మురళి. నంద్యాల పట్టణంలోని సంఘ సేవకుడు డి హుస్సేన్ వలి. పేషెంట్ బంధువులు. రక్తదాతను మనస్ఫూర్తిగా అభినందించారు.

# కల్లూరు అర్బన్ 19వ వార్డ్‌లో 100 మంది యువకులు వైసీపీని వీడి టీడీపీలో చేరిక





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 31:** కల్లూరు అర్బన్ 19 వ వార్డ్ గణేష్ నగర్‌కి చెందిన వైసీపీ పార్టీకి చెందిన యువత శివ ప్రసాద్,జయరాం,తో పాటు 100 మంది యువకులు గౌరు చరిత రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వీరందరినీ చరిత రెడ్డి తెలుగుదేశం పార్టీ కండు వాలు కప్పి స్వాగతం పలికారు. పార్టీ లో చేరినవారు బిల్డింగ్లు,గణేష్ నగర్ కి చెందిన నారాయణ,జయరాం,లక్కీ మదు, శీను,ఆది,మదు, మద్ధి,దను,శేఖర్, రాజశేఖర్, రఘు,తదితరులు చేరారు.

# ఇఫ్తార్ విందులో ఎన్ఎండి ఫిరోజ్

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 31:**నంద్యాల పట్టణంలోని మజీద్ ఏ ఆల్ పుర్కన్ (భీమవరం రోడ్డు ఈద్గా) , మజీద్ ఏ బదర్ (భీమవరం), మజీద్ ఏ హూదా (భీమవరం), ఎన్జీవోస్ కాలనీ శ్రీ చైతన్య స్కూల్ సందులో ఉన్న మసీదు లలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో నంద్యాల టిడిపి జిల్లా కార్య దర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఒక్కపొద్దు ఉన్న ముస్లింల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆ అల్లా దీవెనలు అందరిపై ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. టిడిపి నాయకులున్నారు.

